# అలివేణి అఘాయిత్యం....

'అమృతపాణి'

ఈమధ్య రెండుమూడు రోజులనుంచీ వరుసగా మధ్యాహ్నం భోజనం చెయ్యకపోవటమూ, అసలు చేసినా రెండు మెతుకులు కలికి జారుకోవడం, ఎటూ గాని వేళ ఆకలేస్తోందనడం, తెల్లవారుజామునే లేచి వాంతులు చేసుకోవడం, ఇవన్నీ చూస్తోంటే అలివేణి తల్లి సుగుణమ్మకి బెంగ పట్టిపోయింది. పెళ్ళికాని పిల్ల - ఇంకేమయినా వుందా?

ఇందుకు సాయంగా ఆవిడ లెక్క ప్రకారం సరిగ్గా రెండునెలల క్రితం తన చిన్నకొడుకు అమృతం తమ యింటికి వచ్చి నాలుగురోజులకి పైగా వున్నాడు. అమృతం దగ్గిర అలివేణి సిగ్గుపడదని, అలివేణిదగ్గిర అమృతం సిగ్గుపడడని, చిన్నప్పటినుంచీ అందరికీ తెలుసు. పైగా మొన్న వతడొచ్చినప్పుడు అలివేణి ఒక్క క్షణం కూడా విడవకుండా అతనితోనే పార్కులకని, సినిమాలకని, బీచిలకని, రెస్టారంట్లకని తిరిగింది. అది ఇది ఇంగ్లీషులో మాట్లాడటం - తెగనవ్వడం ఇవన్నీ జ్ఞాపకం వచ్చాయి సుగుణమ్మకి.

సుగుణమ్మ ఇన్ని ఆధారాలు తీసుకొని మరి అలివేణికి నెల తప్పిందన్న నిశ్చయాని కొచ్చింది. ఏది ఎలా వొచ్చి పిల్ల గర్భిణీ నిజమవుతే? పెళ్ళికానిది. ఎవరన్నా ఇంట్లోకి రానిస్తారా? పచ్చి మంచినీళ్ళయినా గొంతుకు తాయా? అమృతానికీ అలివేణి ఎలాగూ రాసి పెట్టేవుంది. కాని ఆ దిక్కుమాలిన వొదినగారు కట్నందగ్గిర పేచీ తెస్తుందిగదా! ఎలాగయినా మూడు నెల లయినవందిలయినా లెండే మావాడి పరువు నిలబెడుతుంది. అందులో అలివేణి గర్భిణీ విషయం తెలిస్తే ఇంకేమయినా వుందా! తాడిచెట్టు ఎక్కి కూర్చుంటుంది. సుగుణమ్మ హృదయంలో ఎంత దుమారం లేచిందో చెప్పలేం.

ఆయన కసలేమీ అక్కర్లేదు. పొద్దున్నే లేవగానే ఆ గణపతి దేవుడి పటానికి ఓమారు నమస్కారం చెయ్యడం; ఆ తర్వాత కొంచెం కృత్యాలు తీర్చుకొని తొమ్మిదింటికల్లా విధిలోకి వెళ్ళిపోవడం, మళ్ళీ పన్నెండింటికి ఇంటికి రావటం. పోనీ వచ్చినప్పుడయినా అదీ ఇదీ మాట్లాడుకోవటం అంటూ వుంటుందా, అదీ లేదు - మౌనవ్రతంపట్టి ఆ రెండుఘడియలూ వెళ్ళబుచ్చడం, తిరిగి రాత్రి రావడం; భోజనం చేశాక మేను వాలుస్తూ త్రేనుస్తూ ఏమిటి సంగతులని అడగటం. అంతా అంటీ అంటనట్టు, పట్టీ పట్టనట్టు వుంటుంది వ్యవహారం.

ఆనాటి రాత్రి సుగుణమ్మ భర్తతోటి అలివేణి నెల తప్పిందన్న విషయాన్ని మాచాయగా తెలియచేసింది. అలా చెప్పగానే పిచ్చిగా ఒక నవ్వు నవ్వాడాయన. ఎంతో నిదర్శనగా చెబితేగానీ ఆయన నమ్మడు; ఆయన స్వభావమే అంత ఆయన దృక్పథంలో అలివేణి నిష్కళంకమైన మనిషి. నిదానించి ఏపనయినా చేస్తుంది; అందరిలాంటిది కాదు. అంతవరకు వస్తేగాని ఈయనకి తెలియదు అనుకొంది సుగుణమ్మ. పెద్దకొడుకు రాముడికి విషయాన్నంతనీ విడమర్చి చెప్పింది; 'నువ్వు వెంటనే వెళ్ళి మావయ్యతోటి మాట్లాడి అమ్మాయి పెళ్ళి సంగతి కనుక్కురా' అని కావలసినంత వరకూ వివరాలు చెప్పింది.

* * *

అలివేణి అనుకొంటోంది.

ఏమిటి! ఇంట్లోవాళ్ళంతా తన నింత యిదిగా చూస్తున్నారూ? ఆఖరికి అమ్మ కూడా అందరిలోనూ జేరిపోయింది. ఏమిటి వదినగారలు అల్లా తనవయిపు చూస్తూ, ఏవేవో గుసగుసలు చెప్పుకొంటూ రెందుకు? ఏదో కొత్తమనిషిని చూసినట్టు. ఏమిటా చూపుల్లర్థం? తను దేంట్లోనూ హారాబాలుగా ప్రవర్తించలేదే? చదువా ఘనంగా సాగుతోంది. వేషమూ నిక్షేపంగా వుంది ఇక ఇంట్లో పనా, తను ఎప్పటిలా తనకి వీలుకలిగినంతవరకూ చేస్తోనేవుంది. కాకపోతే ఈమధ్య అట్టే తిండి తినటంలేదు. అందు చేతనేమో!

వెనకటి - రాత్రి పదకొండూ పన్నెండు గంటలదాకా చదువుతూన్న ఫలితమో, లేక ఈమధ్యనే అలవాటు చేసుకొన్న పక్క ఫలితమో లేక ఈరెండూ కాక చిన్న వదిన గారు వండి పారేస్తున్న ఉడికీ ఉడకని మెతుకుల ఫలితమో, ఉదయమే లేచేసరికి డోకువచ్చేస్తుంది. దాంతో ఆకలి విపరీతమై ఉదయం బంట్రోతువాడిచేత ఎవరూ చూడకుండా ఏవేవో ఫలహారాలు తెప్పించుకొని తింటోంది. ఇంకా ఆకలి తీరకపోతే డబ్బాలోంచి దోసెడు అటుకులూ, ఒక పెద్ద బెల్లంముక్కా, తెచ్చుకొని గదిలోకూర్చొని పది పదకొండు గంటలదాకా బొక్కుతూ కూర్చుంటుంది మధ్యమధ్యలో చదువుకుంటూ. తీరా మధ్యాహ్నభోజనానికి పిలిచేసరికి కడుపులో ఖాళీవుండదు. ఏదో చిరాకుగా కాస్త తిని లేచిపోవటం, వదినెలకీ అన్నలకీ, తమ్ముళ్ళకీ కూడా నోటినిండా సంగతయింది. తన వదినలు ముగ్గురూ పల్లెటూళ్ళనుండి ఊడిపడ్డారు. ఎంతసేపూ మోటుహాస్యం అందుకనే తనకు వాళ్ళంటే పడదు. తనకు వాళ్ళు మాట్లాడుకునే మాటలు అస్వాభావికంగానూ, కృత్రిమంగానూ కనిపిస్తాయి. మధ్యాహ్నం ఆవిధంగా పేరుకు భోజనంచేసి పక్కమీదకి పోయి వాల్తుంది. మరల మూడూ ఆ ప్రాంతానికి మేలుకుంటుంది. అప్పటికి కడుపు కరకరలాడుతూ వుంటుంది. మళ్ళీ హొటలునుంచి ఏవేవో చిరుతిండ్లు తెప్పించుకొంటుంది; ఈరీతిగా అన్నం సాటిచెయ్యక తాను నీరసపడిపోతోంది. ఆ సంగతి తన మొహంలోనే ద్యోతకమవుతోంది.

కానీ ఈమాత్రందానికి అంతగా గుసగుస లెందుకు? నాన్నారు ఎన్నాళ్ళబట్టి సరిగా అన్నం తినటంలేదో ఎవరయినా చూశారా? దానిమీద ఎవరయినా గుసగుసలాడుకొన్నారా? అలాగే తన విషయంలోనూ పూరుకుంటే ఏంపోయింది? తను సరిగా తిండి తిన్నా తినకపోయినా వీళ్ళకెందుకు? అంటే తను అన్నం సరిగా తినకపోవటంలో ఏదో ప్రత్యేకత కనిపించిందా వీళ్ళకి? లేక తాను హొటలునుంచి చిరుతిండ్లు తెప్పించుకొంటున్న సంగతి వీళ్ళకి బట్టబయలయిందా? తెలిస్తేమాత్రం తప్పేముంది? మరేమిటో వీళ్ళ వైనం?

* * *

అమ్మాయి తిండి ఈ రోజు మరీ అధ్వాన్నంగా వుంది. ఒక్క అధరవు అయినా ముట్టుకోలేదు. బలవంతపెట్టి మరీ తండ్రి పక్కన కూచోబెట్టింది—రెండు మెతుకులయినా తింటుందని. పాపం — సుగుణమ్మ ఎంత ఆవేదన పడుతోందో ఆ అమ్మాయి పెళ్ళి సంగతి తలచుకొన్న కొలదీ ఆ తల్లి గాబరా పడిపోతోంది. మరి అలివేణి కూడా

# ★ అలివేణి అఘాయిత్యం ★

నిజానికి ఏపని చేసినా తొందరపడి చేయదు. ఎంతో నిదానిస్తుంది. అందులో ఇలాటి పెద్ద విషయంగూర్చి చాలా నిదానించే మనిషి గాని, దుందుడుకుగా పోయే వ్యవహారం గాదు. అయితే ఈపాడు మనుష్యుల సంగతి చెప్పలేం. వాళ్ళ భావాలకి క్షణంలో చపలత్వం సంప్రాప్తిస్తుంది. స్థిరత్వం అనేది చాలా అరుదుగా కనిపిస్తుంది. అందుచేతనే అలివేణి ఇటువంటి నీతిలేని పనికి ఉద్యమించి వుండవచ్చు. నిజానికి కాలేజీ చదువు ఎందరిలో ఎన్ని మార్పులు తెచ్చినా అలివేణిలో ఎటువంటి మార్పులూ తేలేకపోయింది. మరి ఈ విషయంలో ఎందుకు తొందరపడ్డదో! ఎందుకయినా మంచిది వేగంగా అచ్యుతంతో వివాహానికి స్థిరపరిచేస్తే పలుగురిలోనూ మాటపడే అవసరం వుండదు - సుగుణమ్మ అనుకొంది.

* * * *

ఇంటి పెద్ద కోడలు కల్యాణి అనుకొంటోంది.

వేవిళ్ళదశ తను బాగా ఎరుగును. లోగడ తన అన్నగారి భార్యకు వేవిళ్ళప్పుడు ఆవిడకూడా అలివేణిలానే ప్రవర్తించింది. అలివేణిమాత్రం స్వర్గంలోంచి ఊడిపడిందా ఏమిటే, అందరిలాటి మనిషే. అంచేతనే అందరికీ వచ్చినదశ ఆవిడకూ వచ్చింది.

అయినా ఈ పట్నపువాళ్లు మరీ విడ్డూరాలకి పోతారు: పెళ్ళికాక ముందే గర్భిణులు కావటం ఇక్కడ వింత కాదు కాబోసు! అయినా ఆ మేనత్తకొడుకుతోటి అంతగా రాసుకుతిరగడమేమిటి! ఎంత చదువుకున్నదయితే మాత్రం - అంత సిగ్గు లేకపోవటమా?

అలివేణి గర్వానికి కూడా అడ్డూ ఆపూ లేదు. నిన్నగాక మొన్న తనూ, తోటి కోడళ్లూ, అలివేణి డాబామీద నిల్చుని వచ్చే పోయే వాళ్ళని చూస్తోంటగా ఏదో మాటల సందర్భంలో 'తనకి వేవిళ్లన్న సంగతి మనకి తెలియనుకొంటోంది వదినె.' అన్నది తాను. దానికి అలివేణి చీదరించుకొని వెళ్లిపోయింది. ఎందుకో అంత మిడిసిపాటు. ఎలాగా తమకు తెలిసిపోయింది అలివేణి బండారం. మాటవరసకి తను వూరూ వాడా చాటలేదు మా వదినగారికి వేవిళ్లుసుమాండీ అని! ఆ మాత్రం భయం ఉండక్కర్లా! తనమీద అంతగర్వమా? అలివేణి ప్రవర్తన చూసికూడా తనుగనుక తమాయించుకొంది. మరొకరయితే?

* * *

అయితే ఈ గుసగుసల సారాంశం ఇదన్నమాట! అసలింతటి నీచమయిన తలపు ఎవరికి కలిగింది చెప్మా? కలిగితే అమ్మకీ లేకపోతే ఆ చీమ మిరపకాయ చిన్నవొదినెకి. ఈ చిన్న వొదిన వుండే, అమ్మమ్మ! దేవాంతకురాలు! ఆవలిస్తే పేగులు లెక్కపెట్టి కర్ణష్టగా చెప్పగల ఘటం - అందుచేత చిన్నవొదినకే ఈ పాడు ఆలోచన కలిగివుండొచ్చు. తను వాంతిచేసికొని నీళ్ళతో కడిగేస్తుండగా మొట్టమొదటిసారిగా పసికట్టిందీ చిన్నవదినే! అప్పుడే అంది 'వదినగారికి వాంతులు వెళ్తున్నాయే' - అని. అప్పట్లో సమాధానం చెప్పటానికి తన కిష్టంలేకపోయింది; మారుమాటాడకుండా వెళ్ళిపోయింది తను - ఈ చీమ మిరపకాయకి సమాధానం చెప్పాల్సిన అగత్యం ఏమిపట్టిందీ అనుకుందేగానీ ఇలా అవుతుందని కలగన్నదా?

బలే బాగుంది! నేను గర్భిణినట - గోరంతలు కొండంతలని వూరికే అనలేదు పెద్దలు.. అయినా వీళ్ల అనుమానంగూడా సహేతుకంగానే కనిపిస్తోంది. అచ్యుతంబావ రెండు నెలల క్రితం వొచ్చాడు. క్రిందటి మాటు ఆ వారంరోజులూ ఒక్క క్షణం గూడా విడవకుండా అచ్యుతంబావతోటి సరదాగా గడపటం నిజమే - కానీ తనుండే సరిహద్దుల్లో తనుంది. అతనుండే సరిహద్దుల్లో అతనున్నాడు. దాంతోనే ఈ పాడు నిర్ణయానికి వొచ్చేశారు గాబోలు. ఇంకా ఈ నెల నిండుకోడానికి రెండుమూడు రోజులున్నాయి. అటువంటప్పుడు తనెందుకు తొందరపడి నిజం చెప్పెయ్యాలి? జరిగిన రభస యేలానూ జరిగింది కనుక మరి గాభరాలో ముంచెత్తాలి ఈ రెండుమూడు రోజులలో. తనకి నెలతప్పినట్టు అనుమానపడే ఘడియలు ఇక చాలా తక్కువగానే మిగిలివున్నాయని తన ఇప్పటి విచారం! ఇంత తుపాను ఇంట్లో రేగుతున్నా ఒకరిని తప్పు దారంట తీసుకెళ్దాం, ఒకరిని ఏడ్పిద్దాం అన్న గుణంమాత్రం పోలేదు. తన ప్రకృతి తనకే విచిత్రంగా తోస్తున్నది.

* * *

బ్రెయిన్‌లో రామం ఆలోచనలు రెయిన్ (*Rain*)లా సాగుతున్నాయ్. చివరకి వేవిళ్లప్పుడుగాని ఆడవాళ్లకి మెలకువ రాలేదు. తను తలపోస్తూనే వున్నాడు. కిందటిమాటు అచ్యుతంగాడు వున్న వారం రోజులలో వాళ్లిద్దరి కిలకిలలూ చూసి ఏదో గ్రంథం జరుగుతోందిరా బాబూ వీళ్ళిద్దరి మధ్యా అని. ఎవరితోటీ చెప్పలేదుగానీ ఓమాటు తెల్లవారుజామునే అలివేణి మేడ మీదనుంచి వేగంగా దిగి పెరట్లో నూతి దగ్గర డోకుకోవటం - ఆ తర్వాత భయం భయంగా కంగారుగా కడిగెయ్యటమూ తనూ చూశాడు.

దానికేంగానీ అత్తయ్య దగ్గిర కథ చాలా తమాషాగా జరిగింది. తను వెళ్లాడు, అత్తయ్య అట్టే పోల్చేసింది తను వచ్చిన పని. అత్తయ్య కట్నం విషయంలో ఎంత లౌక్యం వుపయోగించింది! ఎవళ్లోగానీ అచ్యుతానికి మూడువేల అయిదొందలు యిస్తామని వొచ్చేరుట! మేనరికం వొదులుకోవటం ఎందుకూ - పైగా పిల్లలిద్దరూ చిన్నతనంనుంచీ కలిసి మెలిసి తిరుగుతున్నారు, అని ఆపేసింది. తనకి మహా మండుకొచ్చింది. కోపంతో కస్సుమన్నాడు. వాళ్ళిద్దరూ అలా కలిసి తిరగబట్టే ఇలా కొంపమునిగింది. చెల్లెమ్మకి వేవిళ్లు—ఆ మధ్య మీ ప్రబుద్ధుడొచ్చి మా యింట్లో వారంరోజులు గడిపిన సంగతి నీకు జ్ఞాపకంవుందా అని తాను ప్రశ్నించేసరికి అత్తయ్య అచ్చంగా నిర్విణ్ణురాలయిపోయింది! దాంతో ఏమనుకుందో ఏమో - వెధవకట్నాలూ కానుకలూ విషయానికేంలే —మా వదినగారికివస్తేనేం, మా కొస్తేనేం వచ్చిన అగౌరవం అగౌరవమే అవుతుంది. మేం వారంరోజులలో వస్తున్నాం మీ యింటికి సంగతి సందర్భాలు మాటాడుకోటానికి—ఈలోగా అలివేణిని ఎక్కడికీ విడిచిపెట్టక ఇంట్లోనే కాస్త ఉండనియ్యండి—అని తొందర తొందరగా చెప్పేసింది అత్తయ్య! మర్యాదస్తురాలు.

* * *

ఇంతకాదు ఎంత చెప్పినా ఆడవాళ్ళని నమ్మకూడదు. అందులో పట్నంలో కాలేజీ చదువులు మరిగిన లేడీస్‌ని. ఎంత విశ్వాసం లేనిది, అలివేణి! చిన్నతనంనుంచి ఆమెని తాను ఎంతగా కోరాడు! నీవు తప్ప అన్యురాలికి నా మనస్సులో స్థానంవుండదు; నేను నిన్ను మనసారా ప్రేమించాను గనుక నీవుగూడా నాకు తిరిగి అలాటి వాగ్దానమే చేయమని!—ఎన్నిసార్లు అలివేణి అలాటి వాగ్దానాలు చేయలేదు—అలాటిది ఏ పరపురుషుడి స్నేహమో కలిగించుకొని, నామీద ఆ భారం తోసెయ్యాలని చూస్తున్నది—ఎంత టక్కులు నటించేది ...కిందటిమాటు వెళ్లినప్పుడు తనతో రెండుగజాల దూరంనుంచే అన్నీ కులాసాకబుర్లూ చెప్పేదేగానీ దగ్గరకి రానిచ్చిందా. తానెన్నిసార్లు అలివేణికి దగ్గరగా చేరాలని ప్రయత్నించినా విముఖంగా పేచూసిందిగానీ నవ్విందా. 'ఒకసారి చెబితే చాలదా?' అని చీదరించుకొనేదికూడాను. తన అలివేణి గొప్ప ఆదర్శ భారతనారి అని తను అప్పట్లో అనుకొన్నాడు. అదంతా ఏమయిందీ? గాలిలో కలిసిపోయింది గాబోలు. కానీ లోకం ఏమంటుంది? తాను విచ్చలవిడిగా అలివేణితో తిరిగిన ఫలితమే అని లోకం కంష్లు నిర్ధారణ చేస్తయ్. అందుకనేగా ఈ వివాహంవిషయంలో అందరూ అంత

తొందరపడటం. ఏమయినా సరే లోకాన్ని ఎదిరించాలి. అలివేణిని వివాహం చేసుకో కూడదు. అంగీకరిస్తే యేముంది, ఆశ్రవంచన తప్పితే?—అలివేణికి కలగబోయే పుత్రుడిని తను పెద్దకొడుకుకింద మాచుకోవాలి. ఎంతటి సహనంగల మానవుడికైనా యిది సాధ్యమవుతుందా? తను ఎవరితోనూ చెప్పకుండా బైరాగుల్లో కలిసిపోవాలి.

*　　　*　　　*

ఆవేదనలు అనంతంగా వున్నా, కోపాలు పీపాలు మునిగేటట్టు వున్నా, హాస్యరసం మాత్రం ఎప్పటికప్పుడు ఉత్పత్తిఅవుతోంది తనకి మాత్రం దీని అంతేమిటో చూస్తేగాని తనకి నెలఅయినట్లు చెప్పాలని లేదు. అచ్యుతం బావ ఉరుములు కక్కుతూ వచ్చాడు క్రిందికి. వాళ్ళతో దెబ్బలాడుతాడు గావోసు. కాని వాళ్ళతో దెబ్బలాడకుండా నే వీధిలోకి వెళ్ళిపోయాడు.

మళ్లీ తిరిగి కొంత సేపటికి వచ్చాడు. అత్తయ్య ఏమేమో మాటాడుతోంది అమ్మతోటి. మధ్యమధ్యలో కట్నం ప్రసక్తికూడా రావడం అవుతోంది. ఇక వదినెల గుసగుసలకి అంతే లేదు.

అచ్యుతంబావ అంటున్నాడు "మీ యింటికి రోజూ ఎవడో కుక్కవచ్చి ఒక అకార్యం చేసిపోతూవుంటే, మరో వ్యక్తి ఆ అకార్యంవలన కలిగిన ఫల మనుభవించడానికి సిద్ధంగా వుంటే తాళికట్టమని మీరు నన్ను ఏ మొహం పెట్టుకొని అడుగుతున్నారు?"

అచ్యుతం సంకుచిత భావానికి తనకు చాలా అసహ్యమేసింది. మెల్లిగా వెళ్ళి ఓ కుర్చీమీద కూర్చుని అంది అలివేణి "ఎవళ్ళనీ ఉద్ధరించటానికి ఎవళ్లూ ఏ పనీ చెయ్యనక్కర్లేదు. అందరూ మమ్మల్ని ఉద్ధరించటానికి వొచ్చినట్టు మాటాడేవారే. ఎవరిసంగతి ఎవరికి తెలియదు గనుక? ఏమండోయ్...చిన్న వొదినగారూ కొంచెం దూరంగా తొలగండి దాహమౌతోందికాస్త మంచి నీళ్ళు యిస్తారూ — ఒరేయ్ తమ్ముడూ కాస్త చాప యిలా పడేయరా... ఆనక మేడమీదికి వెళ్ళి నా టేబిలుమీద పుస్తకాలు తే."

అందరూ విస్తుపోయారు. ఎంత సందిగ్ధావస్థలో పడేసింది! మూడు నాలుగు రోజులలో అందరికీ తెలిసిపోయింది డోకుల సంగతి. అత్తయ్య తిరిగి ప్లేటు ఫిరాయించి అంటోంది "ఎంతకయినా తిరుగువమ్మ వొదినా... నెల తప్పిందంటే మనం గాభరాపడిపోయి ముహూర్తం పెట్టించగానే యిలా తేల్చేసింది. ఎంత లౌక్యమో చూశావ్రటా అబ్బాయ్-మనం మనవూరికి పోయి మూడు నాలుగు రోజులలో కట్నం సంగతి తెలియపరుద్దాము ఎవరిచేతనయినా"

అలివేణి అంది "ఏమండోయ్ అత్తయ్యగారూ, మీ లౌక్యంసంగతి ఎవరికి తెలియదు గనుక? మళ్లీ ఎవళ్లచేతో చెప్పించడమెందుకు—మీకు కావలసిన మూడువేల అయిదొందలూ మా నాన్నగారు యివ్వలేకపోరు. మా యింటి ఆడపడుచుని నేనొక్కత్తినేగా..."

అచ్యుతం అలివేణి చెప్పింది వింటున్నాడు వంచిన తల యెత్తకుండా. ★

★ నిశ్చింత ★

# నిశ్చింత

## కవికొండల వేంకటరావు

పూర్వం రెండవతరగతి బండీయే ఇప్పటి మొదటి తరగతి బండీ అని అనుకుంటూ రెండు గీతల్లోంచి ఒక గీతి కొట్టెయ్యగా నిల్చివున్న ఒక గీతిగల పదుపుల పెట్టె ఎక్కాడు సుందరరావు రైలు అసలు మెయిలు. అందులో ఇగి పరుపుల పెట్టె! మంచి టెగ్గావుంది. పైకో మూడు "బెర్తులు", క్రిందో మూడు "బెర్తులు", రెండుమూడు "ఫానులు" ఆ వరుసనే "లైట్లు" ఒక మేజాబల్ల, బూడిద దులుపుకునే 'ట్రే'లు, అద్దం నీళ్లుగల "లావెటరీ"—వీ టన్నిటితోటి ఆ పెట్టె ఏలావుంది? 'అప్సరస'మినహో స్వర్గతుల్యంగా వుంది. అప్సరస రావడానికి అది 'మేల్ రిసర్వు' అయినా అప్సరసలకన్న అందం వొలికించే బొమ్మలున్న 'మాగజీ'నులు ఇంగ్లీషువి తమిళానివి హిందీవి ఆ పెట్టెలో వున్నాయి! ఎలా వచ్చాయి అని మాగజీనులు అని అనుకుంటారేమో! అది మెయిలు గాడీ! హౌరానుండి మదరాసుదాకా పోయేది! కూర్చున్న మనుష్యులు కూడా కలకత్తానుండి కొందరు వాల్తేరునుండి కొందరు ప్రయాణిస్తూ వున్న వాళ్ళు ఒకళ్ల భాష ఒకళ్ళకు రాదుగాని, ఒకళ్ల కొకళ్లు అభిప్రాయాల్ని వెలిబుచ్చుకోవడంలో వెంబాటు లేనివాళ్ళు. వాళ్ళూ వాళ్ళూ ఎవో పనిమీద నె వెడుతూవున్నారు పోషారిపోతులు కారు మనంగా!

ఒకచోట ఒక స్టేషన్ వద్ద 'మెయి'లాగింది ముందు బద్దీలమీద. 'టాప్' 'లైన్' బద్దీలమీద 'పుష్పు' బండి ఆగింది. 'పుష్పు' బండి కావల కాబోలు ఆ కుటుంబం కుటుంబం, కలిమి కలిగినవాళ్లే, అవసరాన్ని బట్టి ఆ తొపత్రయం పడ్డారు. ఆడా మగా పిల్లా జెల్లా, ఓ పదిమంది రైలు చెంబు, 'టార్చి' దేఖీలతో సహా 'పుష్పు'బండి క్రింద నుంచి దూటివచ్చి, ఈ మెయిల్గాడీ మొదటి తరగతి బండిలో పడ్డారు. ఆ వెనకాల రైలుకూలీలు స్యూటుకేసులు బెడింగులు వాళ్లు వచ్చిపడ్డారు.

'పుష్పు'బండి కదిలింది. మెయిలుబండి కదిలింది. ఒకటి ఒక వైపుకు, ఒకటి మరొక వైపునకు. అంతా ఆశ్చర్యపోయినారు. 'ఎంత మోసమైపోయిందేది! ఆ పుష్పుబండి మరో నిమిషంముందు కదిలినా, మెయిలు ఎక్కువసేపులో కదిలినా' అని అంటూ!

ఆ ఎక్కిన కొత్తజనం మాత్రం, వాళ్ళు మళ్ళు కలిగినవాళ్లు, 'కల్చర్' గలవాళ్లు, ఏమీ అనుకోవడంలేదు. వాళ్లు మెయిలు బండీ పొందిగ్గా ఎక్కి కూర్చున్నారు. ఈ ఖంగారంతా అంత క్రితం బండిలో ఉన్న వాళ్ళదే! ఈ ఆలోచన అంతా బండిలో అంత క్రితం ఉన్న వాళ్లదే!

'షిట్!' అనగా బండిలో అంత క్రితం ఉన్న వాళ్ళ ఆశ్చర్యం చూసి, ఆఖరుకు కొత్తగా ఎక్కినవారిలో ఒకాయన అన్నారు 'అది మాకు పరిపాటే! రైలు కూలీల ఎర్ర తలపాగా లిలా అటూ తిరుగుతూన్నంతసేపూ ఏ బండీ కదలు, అటు 'పుష్పు' కదలు! ఇటు మెయిలూ కదల్దు! గంట కొట్టినా, జెండా ఎత్తి చూపించినా, ఈల వేసినా!" అని.

'బాబా! మేమూ కొను మా తలపాగాలు కాదు, ఇదంతా బగమంతుడి మాయ! మాయ కాకపోతే మరేంటి? మీరు ఎక్కే అంతసేపూ మెయిలు నిలబడ్డ మేమిటి? నేను దిగేలోగ 'దిగొద్దు! బండీ కదుల్తావుంది' అని గార్డుగారు అనడమేమిటి? యిద్దూరంగా వుండి నేటి పోను! తమకు మా దొడ్డమారాజులు మజ్జో రెండణాలు ఇప్పించండి!' అన్నాడు ఒక కూలి బండిలో వుండిపోయి. 'నీ వెక్కడ దిగుతావు మరి?' అన్నాడు ప్రయాణీకుడు రెండణాలు వానిచేత పడేస్తూ, వానివైపు చూస్తూ.

'అంతా బగమంతుడి మాయ చూస్తూ వుండండి! ఎక్కడ దిగుతానో!' అని అల్లా మెల్లిగా దిగాడు కూలి! బండి వేగం తగ్గించగా! సుందరరావు అన్నాడు 'ఇదంతా కూలీల్లోవుంది' అని తెనుగు భాషను. ఆ భాష రానివాళ్లు తలలు త్రిప్పారు. 'ఎవరిలో మాయ వుంటేం! మెయి లందుకున్నాం!' అన్నారు క్రొత్తప్రయాణీకులు నిశ్చింతగా! ★